నకిలీ విత్తనాల జోలికి వెళ్లొద్దు

ఉట్నూర్, నవంబర్ 18 : మార్కెట్‌లో దొరికే నకిలీ విత్తనాల జోలికి రైతులు వెళ్లొద్దని ఎఫ్‌పీసీసీ సీఈవో ప్రజ్ఞాశీల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక్రిసాట్ బీహెచ్‌యూ 31 రకం గోధుమలు అధిక జింక్ రకాలు ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు తీసుకోవాలని కోరారు.

పులి బెడద నుంచి ఆదివాసులకు రక్షణ కల్పించాలి

ఎదులాపురం, నవంబర్ 18 : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అటవీ ప్రాంతంలోని ఆదివాసీ ప్రజలకు పులి బెడద నుంచి రక్షణ కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ ఒక ప్రకటనలో కోరారు. రైతులకు పంట చేతికొచ్చిన సందర్భంలో కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్న సమయంలో పులి భయంతో మరింత నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక పశువులకు గాయపరుస్తూ చంపేస్తున్నాయని తక్షణమే పులి జాడ కనుక్కొని ఆదివాసీలకు రక్షణ కల్పించాలని కోరారు.

స్టీల్ ప్లేట్ల విరాళం

కుంటాల, నవంబర్ 18 : బైంసా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచేవాడ్ గంగాప్రసాద్, ఆయన సతీమణి పద్మావతి జ్ఞాపకార్థం సోమవారం కుంటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 100 స్టీల్ ప్లేట్లు విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో వాటోలి ముత్యం, ఉపాధ్యాయులు చంద్రనాగకాంత్, రతన్‌కుమార్, గంగాధర్, మారుతి, ధర్మాజీ, విశ్రాంత ఉపాధ్యాయులు గజ్జారాం పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

ఇంద్రవెల్లి, నవంబర్ 18: మిలింద్‌నగర్ గ్రామానికి చెందిన దాసరి శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను భీం ఆర్మీ సంఘం ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. ఇక్కడ భీం ఆర్మీ సంఘం ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్వాగ్ సందీప్, ఉపాధ్యక్షుడు కాంబ్లే రాజేందర్, మండలాధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తమ్, మాజీ మండలాధ్యక్షుడు పరత్వాగ్ దత్తా, నాయకులు కాంబ్లే అనిల్, కోండిబా ఉన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

ఎదులాపురం, నవంబర్ 18: ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో క్రికెటర్లకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి మాట్లాడుతూ ఇటీవల ఆదిలాఆద్ యువకుడు హిమతేజ రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలకు ఎంపికై హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు యూనిస్ అక్బానీ, అతవుల్లా ఖాన్ పాల్గొన్నారు.

నానాజీ మహారాజ్ పుణ్యతిథి వేడుకలు

బేల, నవంబర్ 18: కాప్సి(బీ) గ్రామంలో నానాజీ మహారాజ్ పుణ్యతిథి వేడుకలు గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, శ్రీ నానాజీ మహారాష్ట్ర శిష్యులు కలిసి గ్రామంలో ప్రధాన వీధులు గుండా మహారాజ్ పల్లకీతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో జక్కుల మధుకర్, సంతోష్ పాటిల్, ఉద్ధవ్, అవినాశ్ పాల్గొన్నారు.

మతతత్వ రాజకీయాలను నిర్మూలించాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 18 : మతతత్వ రాజకీయాలను నిర్మూలించాలని సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుడు ఎండీ ఖాజా మొహినొద్దీన్ అన్నారు. సోమవారం నిర్మల్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించడం మాని మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ నాయకులు లక్ష్మణ్, సహదేవ్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజయ్య, మంచిర్యాల జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

రైతులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు

మాట్లాడుతున్న లంబాడీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాథోడ్ రోహిదాస్

బేల, నవంబర్ 18 : లగచర్ల ఘటనలో 52 మంది రైతులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని లంబాడీ హక్కుల పోరాట సమితి మండలాధ్యక్షుడు రాథోడ్ రోహిదాస్ అన్నారు. సోమవారం బేలలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమాయక గిరిజన రైతుల పొలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విషంనింపొద్దని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లగచర్ల రైతుల అక్రమ అరెస్టులను ఆపాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీ హక్కుల పోరాట సమితి తరపున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శుల హరిదాస్, మాజీ సర్పంచ్‌లు రోహిదాస్, వినోద్, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించొద్దు

● ఏపీవో జనరల్ వసంత్‌రావ్

వివరాలు తెలుసుకుంటున్న ఏపీవో వసంత్‌రావ్

ఉట్నూర్, నవంబర్ 18: గిరిజనులు ఐటీడీఏకు పెట్టుకున్న అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించొద్దని ఏపీవో జనరల్ వసంత్‌రావ్ అన్నారు. సోమవారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైనథ్ మండలం తరడా గ్రామానికి చెందిన ఈశ్వర్ తనను కంప్యూటర్ ఆపరేటర్‌గా ఎక్కడైన నియమించాలని, ఉట్నూర్ మండలం తేజాపూర్ గ్రామానికి చెందిన నాగోరావ్ తన ఎడ్లు చనిపోయినందున ఆర్థిక సాయం చేయాలని, తలమడుగు మండలం జరి గ్రామానికి చెందిన స్వాతి బ్యూటీపార్లర్ పెట్టుకునేందుకు లోన్ సౌకర్యం కల్పించాలని, అలాగే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులు పింఛన్లు, రెండు గదుల ఇండ్లు, ఉపాధి పథకాలు, రుణాలు కావాలని అర్జీలు పెట్టుకున్నారు. ఈ ప్రజావాణిలో ఏపీవో పీవీటీజీ మెప్రం మనోహర్, పీహెచ్‌వో సందీప్, ఐసీడీఎస్ రమాదేవి, జేడీఎం నాగభూషణం, పేసా కోఆర్డినేటర్ వసంత్‌రావ్, డీపీవో ప్రవీణ్, మేనేజర్ లింగు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

మోతాదుకు మించి మందులు వాడొద్దు



మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా వైద్యాధికారి రాజేందర్

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 18 : ప్రజలు మోతాదుకు మించి మందులు వాడడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి మందుల వాడకాన్ని తగ్గించాలని నిర్మల్ డీఎంహెచ్‌వో రాజేందర్ వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై వర్క్‌షాపు సమావేశం నిర్వహించారు. వైద్య సిబ్బందికి మందుల వాడకంపై అవగాహన కల్పించారు. మోతాదుకు మించి మందులు వాడడం వల్ల ఇతర జబ్బులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఏ రోగానికి ఎంత మోతాదులో మందులు వినియోగించాలో ప్రతి ఒక్కరూ తెలుసుకుని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మి, వైద్య సిబ్బంది ఇద్రిస్ గౌరి, రవీందర్‌రెడ్డి, సౌమ్య, బారె రవీందర్ పాల్గొన్నారు.

మహా ఎన్నికల నేపథ్యంలో ఆంక్షలు

నిర్మల్ అర్బన్, నవంబర్ 18: మహారాష్ట్రలో ఈ నెల 20వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రకు 5 కిలో మీటర్ల సరిహద్దు దూరంలో (కుబీర్‌లోని హల్దా, రంగినేని, పార్డి(బీ), మరలగొండ, బేలగావ్, పల్సి, శిరపల్లి, నిగ్వ, సంవిలీ, మహాలింగి, బామిని తానూర్‌లోని బెల్తరోడ, బొరిగావ్, మొగిలి, తొండల, దౌలతాబాద్, జవుల, ఎలవత, బాసరలోని బిడ్రెల్లి)లో గల వైన్స్ దుకాణాలు, కల్లు డిపోలు, కల్లు దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు ఎన్నికలు ముగిసే వరకు 23న ఎన్నికల ఫలితాలు తెలిసే వరకు తెరవకూడదని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయని ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాలలో దంత వైద్య శిబిరం

సోన్, నవంబర్ 18 : సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో సోమవారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు దంత వైద్యుడు మాల్వేచంద్రప్రకాశ్ దంత పరీక్షలు చేసి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు

నిర్మల్ అర్బన్, నవంబర్ 18 : వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని వాణిజ్య పన్నుల శాఖ అధికారి గోదావరి అన్నారు. నిర్మల్‌లోని పలు బియ్యం దుకాణాల్లో ఆమె తనిఖీ చేశారు. బియ్యం బస్తాపై 26 కిలోలు ఉండగా తూకంలో 25 కిలోలు ఉంటున్నాయని వినియోగదారుల ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. కొనుగోలుదారులు తాము కొనుగోలు చేసిన వస్తువులకు తప్పకుండా రసీదులు తీసుకోవాలన్నారు.

పులి దాడిలో ఎద్దు మృతి

నార్నూర్, నవంబర్ 18 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని చోర్‌గావ్ గ్రామానికి చెందిన రాథోడ్ తార్యా నాయక్‌కు చెందిన ఎద్దుపై పెద్ద పులి దాడి చేసింది. సోమవారం పొలంలో ఎద్దు మేస్తుండగా పులి దాడి చేయడంతో మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపాడు. ఇట్టి విషయాన్ని ఇంద్రవెల్లి అటవీ శాఖ రేంజ్ అధికారులకు సమాచారం అందించాడు. ఇంద్రవెల్లి అటవీ రేంజ్ శాఖ అధికారి సంతోష్, నార్నూర్ సీఐ రహీం పాషా ఆ గ్రామానికి వెళ్లారు. జాగ్రత్తగా ఉండాలని, పులి కనిపిస్తే సమాచారం ఇవ్వాలని సూచించాడు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

ఎదులాపురం, నవంబర్ 18: ఆదిలాబాద్‌లోని మహాలక్ష్మివాడ, భుక్తాపూర్, శాంతినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీమ్ తనిఖీ చేశారు. బాలామృతం సరఫరా పంపిణీపై అంగన్‌వాడీ కేంద్రం అధికారులతో సమీక్షించారు. బాలామృతం పంపిణీ రికార్డులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆర్డీఓ వినోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, డీడబ్ల్యూవో సబిత, ఏసీడీపీవో మిల్క, సీడీపీవో వనజ ఉన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్18 : నిర్మల్‌లోని ద్యాగవాడ, సోఫినగర్ అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీమ్ తనిఖీ చేశారు. కేంద్రంలోని లబ్ధిదారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోఫినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్ లేదని లబ్ధిదారులు వివరించారు. వెంటనే అదనపు కలెక్టర్ స్పందించి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సీడీపీవోలు నాగమణి, సరిత, ఏసీడీపీవో నాగలక్ష్మి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

ఆలయం కోసం ఆరు గుంటల భూమి దానం

ఎదులాపురం, నవంబర్ 18 : జైనథ్ మండలం మాండగాడ గ్రామానికి చెందిన టక్కూర్ నర్సింగ్ మురళీకృష్ణ ఆలయానికి రూ.7 లక్షల విలువ గల ఆరు గుంటల భూమి దానం చేసి తాగునీటి కోసం బోరు వేయించారు. సోమవారం ఆదిలాబాద్‌లోని జీఎస్ఆర్ కార్యాలయంలో దాత టక్కూర్ నర్సింగ్‌ను సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ ఖత్రి, సభ్యులు కొత్తపల్లి సంజీవ్, రావుల వేణు, నర్సింహులు, మీసాల స్వామి, మురళీ కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు విఠల్ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

నర్సింగ్‌ను సన్మానిస్తున్న హిందూ ఉత్సవ సమితి సభ్యులు

ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

తానూర్, నవంబర్18 : ఎల్వీ గ్రామంలో గైక్వాడ్ గణేశ్ (36) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో ఉరి వేసుకున్నాడు. గైక్వాడ్ గణేశ్ ఝరి(బీ) గ్రామానికి చెందిన వాడు. పెళ్లి అయినప్పటి నుంచి అత్తగారి గ్రామం ఎల్వీలోనే ఉంటున్నాడు. మృతుని భార్య జమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

బాసర, నవంబర్ 18 : బాసరలో సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం... ఆలయం నుంచి గోదావరి వెళ్లే మూల మలుపు వద్ద దీక్ష లాడ్జి దగ్గర ఉన్న ఓ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సుమారు 42 సంవత్సరాల వయస్సు ఉంటుందని, నీలిరంగు గీతల షర్టు, నీలిరంగు లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉందని, ఎవరికైన వివరాలు తెలిస్తే పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో మేక పిల్లలు మృతి

ముథోల్, నవంబర్ 18 : కుక్కల దాడిలో రెండు మేక పిల్లలు మృతి చెందినట్లు వరగంటి నిఖిల్ తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఎప్పటి మాదిరిగానే ఇంటి ఆవరణలో ఉన్న మేకలపై కుక్కలు దాడి చేసి చంపేయడంతో జీవనాధారం కోల్పోయమని పేర్కొన్నారు. ప్రభుత్వం తనకు సాయం అందించాలని కోరాడు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ఎదులాపురం, నవంబర్ 18: ఆదిలాబాద్‌లో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన అనిత (42) స్థానిక తాంసి రైల్వే గేట్ వద్ద వెళ్తుండగా గుర్తు తెలియని టిప్పర్ లారీ ఆమె కాళ్లపై నుంచి వెళ్లింది. దీంతో ఆమె కాలు నుజ్జునుజ్జు అయి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్‌లో ఆమెను రిమ్స్‌కు తరలించారు.

మండలంలో 3499 ఇండ్ల సర్వే పూర్తి

తాంసి, నవంబర్ 18 : గిరిగామ, అట్నంగూడ గ్రామాల్లో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను ఎంపీడీవో మోహన్‌రెడ్డి పరిశీలించారు. మండలంలో మొత్తం 5350 ఇండ్లను గుర్తించగా సోమవారం నాటికి 3499 ఇండ్లు సర్వే పూర్తయినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని నియమించడానికి చర్యలు

కడెం, నవంబర్ 18 : పాండ్వాపూర్ తండాలో సోమవారం డీఈవో రవీందర్ రెడ్డి పర్యటించారు. విద్యార్థులు విద్యకు దూరమవుతున్న విషయాన్ని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేశ్ నాయక్ డీఈవో దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన డీఈవో గ్రామాన్ని సందర్శించి తండావాసులతో మాట్లాడారు. రెండు రోజుల్లో పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గిరిజన పిల్లలకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్యా రమేశ్ కోరగా తప్పనిసరిగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య సమావేశం

కుంటాల, నవంబర్ 18 : ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా వరంగల్‌లో జరుగుతున్న ఇందిరా మహిళా శక్తి మేళా గురించి సంఘంలో లేని వారిని సంఘాలలో చేర్పించడం ఇందిరా మహిళా శక్తి, రుణ బీమా పథకం, ప్రమాద బీమా పథకం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, యూనిఫామ్‌ల తయారీ అంశాలపై సోమవారం జరిగిన మండల సమాఖ్య ప్రత్యేక సమావేశంలో చర్చించినట్టు ఏపీఎం అశోక్ చెప్పారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ

నర్సాపూర్ (జీ), నవంబర్ 18 : చాకపల్లి, అర్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తహసీల్దార్ సోమ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ఎప్పటికప్పుడు తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ వేణుగోపాల్, నిర్వాహకుడు సంతోష్, రైతులు ఉన్నారు.

మెరుగైన విద్యను బోధించాలి

ఉట్నూర్ రూరల్, నవంబర్ 18 : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలని ఐటీడీఏ ఇన్‌చార్జి డీడీ వసంత్‌రావ్ అన్నారు. సోమవారం రాజన్నగూడ, దందూతండా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

చలికాలంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

తలమడుగు, నవంబర్ 18 : చలికాలం నేపథ్యంలో పిల్లలకు శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు హరీశ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ చిన్నయ్య, సిబ్బంది శ్రీనివాస్, మనోహర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఇచ్చోడ, నవంబర్ 18 : నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతమైన ఇచ్చోడ సమస్యలు కలెక్టర్ రాజర్షి షా పరిష్కరించాలని ఆదివాసీ నాయకులు కొడప గణేశ్ కోరారు. సోమవారం ఇచ్చోడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మణ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గిరిజనేతరులకు వ్యతిరేకం కాదని, కానీ 1974 తర్వాత వలసవాదం పెరిగి సమస్యలకు దారి తీస్తుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వలసవాదులకు ఓటు హక్కును రద్దు చేయాలని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం మేడిగూడ రాయిసెంటర్‌లో ఈ నెల 20న సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాన్ని ఆదివాసులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఆత్రం మహేందర్, భీంరావ్, విఠల్, రమేశ్, ప్రభు, శంకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, KUNTA RATNAKER REDDY (OLD NAME) S/O. KUNTA GANGA REDDY, H.No.4-130-1, Reddy Colony, Ichoda, Dist. Adilabad hereby declare that hence forth be known as "KUNTA RATHNAKAR REDDY" (New name) holding passport No. H7055259 Dt: 13-01-2010 to 12-01-2020, Issued at Hyderabad Hence Declared.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ముగిసిన రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలు

బాలికల విభాగంలో ప్రథమస్థానంలో నిలిచిన నిజామాబాద్ జట్టు

నిర్మల్ అర్బన్, నవంబర్ 18 : నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో మూడు రోజులుగా నిర్వహించిన అండర్-17 రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. బాలుర, బాలికల ఫైనల్ పోటీల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ జట్లు పోటీ పడ్డాయి. బాలుర, బాలికల విభాగంలో ఆదిలాబాద్, నిజామాబాద్ జట్లు పోటీ పడగా నిజామాబాద్ జట్టు విజయం సాధించింది. ద్వితీయ స్థానంలో ఆదిలాబాద్, తృతీయ స్థానంలో నల్గొండ జట్లు నిలిచాయి. గెలుపొందిన జట్లకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రవీందర్ గౌడ్, రమేశ్, భోజన్న, చీఫ్ గెస్ట్ డాక్టర్ అవినాశ్, కిశోర్, నిర్వాహకులు భూమన్న, రామారావు, వంశీ, అన్నపూర్ణ, గంగాధర్ బహుమతులు అందజేశారు.

బాలుర విభాగంలో ప్రథమస్థానంలో నిలిచిన నిజామాబాద్ జట్టు

22న సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక..

ఎదులాపురం, నవంబర్ 18 : ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22న సబ్ జూనియర్స్ బాలబాలికల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అడ్డి భోజారెడ్డి, రాజేశ్ తెలిపారు. అండర్- 8, 10, 12 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. అర్హత గల క్రీడాకారులు సంబంధిత వయస్సు ధ్రువీకరణ పత్రంతో ఉదయం 9 గంటలకు స్టేడియంలో రిపోర్ట్ చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు 94921365 10 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

20న జిల్లా స్థాయి మహిళల కబడ్డీ జట్టు ఎంపిక ..

ఎదులాపురం, నవంబర్ 18: ఆదిలాబాద్‌లోని ఇందిరాప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి మహిళల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి జబాడే రాష్ట్రపాల్ పేర్కొన్నారు. ఔత్సాహికులు ఆధారకార్డుతో పోటీల కన్వీనర్ సంఘం ఉపాధ్యక్షుడు విఠల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి అఖిల్‌కు రిపోర్టు చేయాలని సూచించారు.

గ్రంథాలయంలో చిత్రలేఖనం..

ఎదులాపురం, నవంబర్ 18: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం అంశంపై విద్యార్థులు చిత్రాలు గీశారు. ఈ చిత్రలేఖనం పోటీలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 90 మంది బాలబాలికలు హాజరయ్యారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ఈనెల 20వ తేదీన బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు గౌరు శ్రీనివాస్, సిబ్బంది కిరణ్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

ఎదులాపురం, నవంబర్ 18: పేద, మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ నేతలు కోరారు. ఈ విషయమై సోమవారం ఆదిలాబాద్‌లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గణేశ్ మాట్లాడుతూ అర్హులందరికీ సాగునీటి సౌకర్యంతో పాటు ఒక ఎకరం వ్యవసాయ భూమి, 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు చీటి వెంకటేశ్, రాంచందర్, నవీన్, సాయికుమార్, వినుకుమార్, ప